తెలుగు డిజిటల్ పత్రిక

# వేదిక

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

T MEDIA

శనివారం

2026 ఆగస్టు 1

www.tmedia.net.in

హైదరాబాద్ | ఖమ్మం | తెలంగాణ

సత్యం మా లక్ష్యం | ప్రజా హితం మా ధ్యేయం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | నిర్పక్షపాత వార్తలు


## 9వ తరగతి To ఇంటర్ విద్యార్థులకు

# సూపర్ న్యూస్ - రూ.12వేల ఉచిత స్కాలర్‌షిప్!

"చదవాలనే ఆశ ఉంటుంది. కానీ ఆర్థిక పరిస్థితులు అందుకు సహకరించవు." ఇలాంటి వారి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాల అవకాశాలు కల్పిస్తున్నాయి. అందులో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఒకటి.



నెలకు రూ.1000

ఏడాదికి రూ.12,000



9వ తరగతి నుండి ఇంటర్ వరకు మొత్తం 4 సంవత్సరాలకు **రూ.48,000** స్కాలర్‌షిప్!

### స్కీమ్ పేరు

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ 2026-27

### అర్హతలు

- 2025-26 విద్యా సంవత్సరంలో 7వ తరగతిలో కాంటిసం 55% మార్కులు (SC/ST కి 50%).
- 2026-27లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి (రెగ్యులర్ స్టూడెంట్) అయి ఉండాలి.
- డిస్టెన్స్ ఎడ్యుకేషన్ చదివివేవారు అర్హులు కాదు.
- ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో రెగ్యులర్ విధానంలో చదివి ఉండాలి.
- గురుకులాలు/రెసిడెన్షియల్, జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు అర్హులు కాదు.
- కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలకు మించి ఉండకూడదు.

### ఎంపిక & ఆర్థిక ప్రోత్సాహం

- రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు.
- నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12వేలను ఉపకార వేతనంగా అందిస్తారు.
- 9వ తరగతి నుండి ఇంటర్ పూర్తి చేసే వరకు మొత్తం 4 సంవత్సరాలకు రూ.48,000 స్కాలర్‌షిప్ లభిస్తుంది.

### పరీక్ష విధానం

| పేపర్-1 మెంటల్ ఎబిలిటీ టెస్ట్ | పేపర్-2 స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ |
|---|---|
| • 90 MCQ ప్రశ్నలు<br>• మొత్తం 90 మార్కులు<br>• ఒక్కో ప్రశ్నకు 1 మార్కు<br>• నెగటివ్ మార్కింగ్ లేదు<br>• 90 నిమిషాలు (ప్రతి ప్రశ్నకు 1 నిమిషం) | • 90 MCQ ప్రశ్నలు<br>• మొత్తం 90 మార్కులు<br>• 7 & 8 తరగతి స్థాయి నుండి సోషల్, సైన్స్, మ్యాథ్స్<br>• నెగటివ్ మార్కింగ్ లేదు<br>• 90 నిమిషాలు (ప్రతి ప్రశ్నకు 1 నిమిషం) |

### దరఖాస్తు విధానం

- విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో రాష్ట్ర ప్రభుత్వ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా స్కూల్స్ సమర్పించాలి.
- అనంతరం అప్లికేషన్ల ప్రింటవుట్, ధృవీకరణ పత్రాలను డీఈవోలకు పంపాలి.
- ప్రతి విద్యార్థికి పరీక్ష ఫీజు రూ.100 (SC/ST, దివ్యాంగులకు రూ.50) SBI చలానా రూపంలో జమచేయాలి.

### ముఖ్యమైన తేదీలు

- ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ & ఫీజు చెల్లింపు చివరి తేదీ : ఆగస్టు 24, 2026
- అప్లికేషన్లు డీఈఓ ఆఫీస్‌లో సమర్పించు చివరి తేదీ : సెప్టెంబర్ 1, 2026
- డీఈఓ నుంచి DGE ఆఫీస్‌కు చివరి తేదీ : సెప్టెంబర్ 7, 2026
- పరీక్ష తేదీ : నవంబర్ 1, 2026 (ఆదివారం)

సమయం : ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

వివరాలకు రాష్ట్ర ప్రభుత్వ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు వెబ్‌సైట్‌ను సందర్శించండి: www.bse.telangana.gov.in

# ఇస్రోలో 410 అప్రెంటిస్ ఖాళీలు

ఇస్రోలో కెరీర్‌ను ప్రారంభించాలనుకునే వారికి చక్కటి అవకాశం. గ్రాడ్యుయేట్, టెక్నికల్, కమర్షియల్ అప్రెంటిస్ పోస్టులకు ఇస్రో నోటిఫికేషన్ విడుదల చేసింది.

### ఖాళీలు

| విభాగం | ఖాళీలు |
|---|---|
| గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ | 220 |
| టెక్నికల్ అప్రెంటిస్ | 120 |
| కమర్షియల్ అప్రెంటిస్ | 70 |
| మొత్తం | 410 |

### అర్హతలు

- సంబంధిత విభాగంలో BE/B.Tech / డిప్లొమా / డిప్లొమా ఇన్ కమర్షియల్ ప్రాక్టీస్ పూర్తి చేసి ఉండాలి.
- 2022, 23, 24, 25, 26 సంవత్సరాల్లో అర్హత పూర్తయినవారే అర్హులు.

### దరఖాస్తు విధానం

- ముందుగా NATS పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి.
- తరువాత UMANG పోర్టల్‌లో URSC అప్రెంటిస్‌షిప్‌లో దరఖాస్తు చేయాలి.
- NATS ఎన్‌రోల్‌మెంట్ / అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ నంబర్ నమోదు చేయాలి.
- సర్టిఫికెట్లు, ఫోటో, సంతకం, ఇతర పత్రాలు అప్‌లోడ్ చేయాలి.

### ఎంపిక విధానం

- విద్యార్హత మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్ట్.
- డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఉంటుంది.
- ఎంపికైన వారికి స్టైపెండ్:

| | |
|---|---|
| గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ | : రూ. 12,300/- |
| టెక్నికల్ అప్రెంటిస్ | : రూ. 10,900/- |
| కమర్షియల్ అప్రెంటిస్ | : రూ. 10,900/- |

**చివరితేదీ : ఆగస్టు 28, 2026**

వివరాలకు:

https://nats.education.gov.in | https://web.umang.gov.in

# అక్టోబర్‌లో ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు అక్టోబర్‌లో నిర్వహించనున్నట్లు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS) డైరెక్టర్ కే లింగయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

### ఎవరెవరు రాయవచ్చు?

- గత ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షల్లో పాస్ కానివారు
- గతంలో ఫీజు చెల్లించి పరీక్షలు రాయనవారు
- మళ్లీ ఫీజు చెల్లించి పరీక్షలు రాయవచ్చు.

### ఫీజు వివరాలు

| చెల్లింపు కాలం | ఫైన్ |
|---|---|
| ఆగస్టు 1 – 17 | ఎలాంటి ఫైన్ లేదు |
| ఆగస్టు 18 – 24 | పేపర్‌కు రూ.25 |
| ఆగస్టు 25 – 29 | పేపర్‌కు రూ.50 |
| ఆగస్టు 30 – సెప్టెంబర్ 2 | తత్కాల్ (లేట్ ఫైన్) |

### ముఖ్యమైన విషయాలు

- ఫీజు www.telanganaopenschool.org వెబ్‌సైట్‌లో లేదా TG Online/Meeseva సెంటర్లలో చెల్లించాలి.
- టైమ్‌టేబుల్ కోసం వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలించాలి.
- చలానా / డీడీ ద్వారా చెల్లింపులకు అనుమతిలేదు.
- సెలవు రోజుల్లో ఫీజు తీసుకోరు.

